నేనింత వరకూ ప్రేమలో పడలేదు. ఎవరు నమ్మినా నమ్మక పోయినా ఇది నిజం. కాని 'ఒక మనసుపై మరో మనసు పడే ఆరాటమే ప్రేమ' అని నా అభిప్రాయం. అందుకే ప్రేమంటే నాకు అంతులేనంత సదభిప్రాయం!

–ఛార్మి

cinema@suryaa.com

సూర్య సినిమా

ముచ్చటగా 3వ వసంతంలోకి

సంక్రాంతికి నమో వెంకటేశ

వెంకటేష్, త్రిష జంటగా సురేష్ ప్రొడక్షన్స్ ప్రై.లిమిటెడ్ మరియు ఫోర్టీన్ రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీను వైట్ల దర్శకత్వంలో రామ్‌ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకరలు నిర్మిస్తున్న 'నమో వెంకటేశ' చిత్రం 90శాతం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నానక్‌రామ్‌గూడ సినీ విలేజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ "ఇది చందమామ కథ లాంటి చక్కని వినోదాత్మక శృంగార ప్రేమకథా చిత్రం. అరుదైన కాంబినేషన్‌లో ఈ చిత్రం రూపొందుతోంది. ఫోర్టీన్ రీల్స్‌తో కలిసి ఈ సినిమా నిర్మిస్తున్నాం. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. హీరో వెంకటేష్ మాట్లాడుతూ "శ్రీను వైట్లతో చాలా కాలం నుంచి సినిమా చేయాలనుకుంటున్నాను. ఇన్నాళ్ళకు అది తీరింది. ఇందులో నా పేరు పర్వతనేని వెంకట రమణ, వెంకటేశ్వరస్వామి భక్తుడుగా నటిస్తున్నాను. 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' తరువాత త్రిషతో ఈ సినిమా చేస్తున్నాను. వినోదాత్మక చిత్రాలు రూపొందించడంలో మాస్టర్ అయినటువంటి శ్రీను వైట్ల తనదైన శైలిలో ఈ చిత్రం రూపొందిస్తున్నారు" అన్నారు. త్రిష మాట్లాడుతూ "వెంకటేష్‌తోను, శ్రీను వైట్లతోను ఇది నా రెండవ సినిమా. పూర్తి వినోదాత్మకంగా వుంటుంది" అన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ "ఇందులో నేను ప్యారిస్ ప్రసాద్‌గా నటిస్తున్నాను. వెంకటేష్ నా కాంబినేషన్‌లో వచ్చిన గత చిత్రాలు ఘనవిజయం సాధించాయి" అన్నారు. దర్శకుడు శ్రీను వైట్ల మాట్లాడుతూ "వెంకటేష్‌తో ఎప్పటినుంచో సినిమా చేయాలనుకుంటున్నాను. ఈ స్క్రిప్ట్ అనుకున్న వెంటనే ఇది వెంకటేష్‌తోనే చేయాలని డిసైడ్ అయ్యాను. నా చిత్రాల్లో ఎక్కువ కాలం స్క్రిప్ట్ మీద కూర్చున్నది ఈ సినిమా విషయంలోనే. ఏ అంశమూ మిస్ కాకుండా అందరినీ అలరిస్తుంది" అన్నారు.



వెంకటేష్, త్రిష

'మై ఇందిరాగాంధీ బన్‌నా చాహితీ హు'

రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో ఆంత్రమాలి హీరోయిన్‌గా 'మై మాధురి దీక్షిత్ బన్‌నా చాహితీ హు!' పేరుతో ఓ చిత్రం రావడం తెలిసిందే. 'నేను మాధురి దీక్షిత్ కావాలనుకుంటున్నాను' అనే అర్థమొచ్చే ఆ చిత్రం వ్యాపారపరంగా విజయం సాధించకపోయినా ఓ హీరోయిన్‌గా మాధురి దీక్షిత్ ఎంజాయ్ చేసిన స్టార్‌డమ్‌కు అద్దం పట్టింది. 'తేజాబ్', 'బేటా', 'దిల్', 'రాజా', 'హమ్ ఆప్‌కే హై కౌన్?' వంటి చిత్రాలతో యావత్ భారత ప్రేక్షకుల్ని మంత్రముగ్ధం చేసిన మాధురి ఇప్పుడు ఇందిరాగాంధి కావాలనుకుంటున్నారు. అంటె, ఆమె రాజకీయాల్లోకి వస్తున్నారనికాదు. 'మదర్–ది ఇందిరాగాంధి' పేరుతో రూపొందనున్న ఓ చిత్రంలో ఇందిరాగాంధి పాత్రను పోషించేందుకు మాధురిదీక్షిత్ ఆసక్తి చూపిస్తున్నారు. 'అమెరికన్ డ్రైవ్ ఇన్', 'సినిమా సినిమా', 'షాలిమార్' వంటి చిత్రాల రూపకర్త క్రిష్ణషా ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో రూపొందించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. 'హింగ్లీష్'లో.. అంటె సగం హిందీ–సగం ఇంగ్లీషులో రూపొందే ఈ చిత్రాన్ని 2011 వేసవిలో విడుదల చేయాలని ఆయన భావిస్తున్నారు. వివాహానంతరం ఇద్దరు బిడ్డల్ని కని వారి ఆలనాపాలనానే తన వ్యాపకంగా చేసుకున్న మాధురి దీక్షిత్ ఇప్పటికే ఇందిరాగాంధి జీవితానికి సంబంధించిన సమాచారాన్నంతా తెలుసుకుంటూ ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారని బాలీవుడ్ వర్గాల సమాచారం!

మాధురి దీక్షిత్

'అందరి బంధువయా'

శర్వానంద్ కథానాయకుడుగా, పద్మప్రియ హారోయిన్‌గా ఫిల్మోత్సవ్ పతాకంపై చంద్రసిద్ధార్థ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న 'అందరి బంధువయా' చిత్రం షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుని డబ్బింగ్ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత చంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ "షూటింగ్ మొత్తం పూర్తయింది. ప్రస్తుతం డబ్బింగ్ చివరి దశలో వుంది. ఇటీవలె అరకు, విశాఖపట్నంలో హీరో హీరోయిన్లపై రెండు పాటలు చిత్రీకరించాం. ఇందులో మొత్తం ఏడు పాటలున్నాయి. అనూప్ రూబెన్స్ అద్భుతమైన సంగీతం ఇచ్చారు. ఈ చిత్రంలో అన్నీ మంచి మనసున్న పాత్రలే. డిసెంబర్ మొదటి వారంలో ఆడియో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ఈ చిత్రానికి కథ, జె.కె, నిర్వహణ: యుతోపియా ఎంటర్‌టైన్‌మెంట్స్, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం: చంద్ర సిద్ధార్థ.

శర్వానంద్, పద్మప్రియ

'కాస్కో' పాటలు విడుదల

సునీల్‌రెడ్డి, కోదండరామిరెడ్డి, ప్రేమ్‌జీ అమరన్, వైభవ్, గణేష్, శంకర్, పరుచూరి గోపాలకృష్ణ, బ్రహ్మానందం, వి.వి.వినాయక్, బి. గోపాల్, జి.నాగేశ్వర్ రెడ్డి

'కాస్కో'లో శ్వేతబసు ప్రసాద్

కోదండరామిరెడ్డి తనయుడు వైభవ్ హీరోగా శ్వేతబసు ప్రసాద్ హీరోయిన్‌గా కె.ఫిలింస్ పతాకంపై జి.నాగేశ్వరరెడ్డి దర్శకత్వంలో ఎ.కోదండరామిరెడ్డి సమర్పణలో సునీల్ రెడ్డి నిర్మిస్తున్న 'కాస్కో' చిత్రం ఆడియో వేడుక ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగింది. పాటల క్యాసెట్‌ను దర్శకుడు వి.వి.వినాయక్ ఆవిష్కరించి తొలి క్యాసెట్‌ను ప్రముఖ దర్శకులు బి. గోపాల్‌కు అందజేసారు. ఆడియో సిడిని ప్రముఖ హాస్యనటులు బ్రహ్మానందం ఆవిష్కరించి తొలి సిడిని రచయిత పరుచూరి గోపాలకృష్ణకు అందజేసారు. ఈ సందర్భంగా వినాయక్ మాట్లాడుతూ "నాగేశ్వరరెడ్డి నాకు మంచి మిత్రుడు. మంచి నిర్మాత దొరికితే తనేంటో నిరూపించుకుంటాడు. ఈ చిత్రం ద్వారా కోదండరామిరెడ్డి గారి ఒక అబ్బాయి హీరోగా, మరో అబ్బాయి నిర్మాతగా దొరకడంతో తన సత్తా ఏమిటో ఈ చిత్రం ద్వారా చూపిస్తాడు" అన్నారు. చిత్ర దర్శకుడు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ "ఇది నా ఎనిమిదవ చిత్రం. నా గత చిత్రాలన్నీ ఒక ఎత్తైతే ఈ చిత్రం ఒక ఎత్తు. వంద సినిమాలు చేసిన దర్శకుడి బేనర్‌లో దర్శకత్వం వహించే అవకాశం రావడం గర్వంగా భావిస్తున్నాను. ఇందులో ఒక పాత్ర బ్రహ్మానందం గారే చేయాలని భావించి ఆయనతోనే చేయించాం. ఈ సినిమాలో వైభవ్ డ్యాన్స్‌లు చాలా బాగా చేసాడు. సంగీత దర్శకుడు ప్రేమ్‌జీ అమరన్ మంచి సంగీతం ఇచ్చారు. మ్యూజికల్‌గా కూడా ఈ సినిమా ఘనవిజయం సాధిస్తుంది" అన్నారు. సంగీత దర్శకుడు ప్రేమ్‌జీ అమరన్ మాట్లాడుతూ "వైభవ్ నేను ఆరవ తరగతి నుంచి మంచి మిత్రులం. తెలుగులో ఇదే నా మొదటి చిత్రం. వైభవ్ ఈ సినిమాలో చాలా మంచి డ్యాన్స్ చేసాడు. అందరికీ ఈ సినిమా మంచి పేరు తెస్తుంది" అన్నారు. హీరో వైభవ్ మాట్లాడుతూ "మా సోదరుడు సునీల్ ఈ సినిమా బాగా రావడం కోసం చాలా శ్రమ పడ్డారు. మంచి సంగీతం కుదిరింది. రీ–రికార్డింగ్ చాలా బాగా వచ్చింది. పాటలన్నీ చాలా బాగున్నాయి" అన్నారు. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ "వైభవ్ మొదటి చిత్రానికి నేనే దర్శకత్వం చేసాను. ఆ సినిమాలో వైభవ్‌కు మంచి పేరే వచ్చింది. ఈ సినిమా అంతకంటె మంచి విజయం సాధిస్తుంది" అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్ కౌంటర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మగవారి సెక్స్ బలహీనతలకు చికిత్స

పెళ్ళి అనేది జీవితంలో ఒక విజయవంతమైన మలుపు, పెళ్ళి తరువాతే స్త్రీ, పురుషుల శృంగారం ప్రారంభమవుతుంది. అటువంటి శృంగారం (సెక్స్)లో పాల్గొనప్పుడు స్త్రీ, పురుషులలో ఎ ఒక్కరిలో బలహీనత ఉన్నా సుఖప్రాప్తి జరుగదు. మా దగ్గర జరుపబడే సెక్స్ బలహీనతలకు చికిత్స: (1) హస్తప్రయోగం వల్ల కలిగే సెక్స్ బలహీనతకు చికిత్స (2) రతిలో పాల్గొనకముందు వీర్యము బయట వుండేందుకు చికిత్స (3) వేశ్యల దగ్గరకు వెళ్ళినప్పుడు వచ్చే గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు చికిత్స (4) సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అంగము గట్టిబడకపోవడం (5) నిద్రలో వీర్యము పోవుట. గమనిక: సంతానము కలగని దంపతులు ఇద్దరూ రావలసి ఉంటుంది. సమయం: ఉ॥ 10.30 నుండి మ. 2.00 గం॥వరకు. మరియు మ. 3.30 గం॥ నుండి 7.00 వరకు.

అడ్రస్: డా॥ సయ్యద్ అజిముద్దీన్, యునాని ఫిజిషియన్, సుఖజీవన్ యునాని దవాఖానా, సుందర్ కాంటా ప్రక్కన, దిరూజిం , ఒకటవ ఫ్లోర్, పటేల్ నిలయం, గూడ్స్‌షెడ్ రోడ్, మూసాపేట హైదరాబాద్ -18. సెల్: 9849082749

సెన్సార్ పూర్తిచేసుకున్న సారాయి వీర్రాజు

విశ్వేశ్వర గ్రూప్‌కు చెందిన విశాలాక్షి క్రియేషన్స్ పతాకంపై అజయ్–మధులిక జంటగా డి.యస్ కన్నన్ దర్శకత్వంలో రూపొందిన 'సారాయి వీర్రాజు' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్ర కథానాయకుడు అజయ్, కార్యనిర్వాహక నిర్మాత సుధీర్, దర్శకుడు డి.యస్ కన్నన్, ఛాయాగ్రాహకుడు విశ్వ పాల్గొన్నారు. ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయని, ఈనెల 27న విడుదలవుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అమితంగా అలరిస్తుందని ఆశిస్తున్నామని కార్యనిర్వాహక నిర్మాత సుధీర్ తెలిపారు. జయాపజయాలతో సంబంధం లేకుండా కొత్త ప్రతిభను పరిశ్రమకు పరిచయం చేస్తూ సంవత్సరానికి కనీసం ఒక అర్థవంతమైన చిత్రం రూపొందించాలన్నది మా విశ్వేశ్వర గ్రూప్ ఆశయమని సుధీర్ వివరించారు. ఈ చిత్రం చూసాక కనీసం ఓ వారం రోజుల పాటైనా ఈ చిత్రంలోని క్యారక్టర్లు ప్రేక్షకులను వెంటాడేంత గొప్పగా 'సారాయి వీర్రాజు' ఉంటాడని దర్శకుడు కన్నన్ అన్నారు. విలన్‌గా గుర్తింపు తెచ్చుకున్నాక హీరోగా పరిచయం కావాలనుకునేవారికి 'సారాయి వీర్రాజు' సరైన ఎంపికని ఈ చిత్రంతో హీరోగా మారుతున్న అజయ్ అన్నారు.

అజయ్– మధులిక

కరీనా కంట కన్నీరొలికిన వేళ!

సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్

వెనుక భాగమంతా నగ్నంగా కనిపించే సన్నివేశంలో నటించేటప్పుడు కరీనా నిజంగానే పైభాగంలో ఏమీ ధరించకుండా నటించిందంటూ సైఫ్ అలీఖాన్ చేసిన వ్యాఖ్య కరీనాను అమితంగా బాధించిందని తెలుస్తోంది. ఈ విషయమై తన ప్రియుడు సైఫ్‌కు ఘాటుగా మెసేజ్ పంపిస్తుండగా కరీనాను ఓ టివి చానల్ తన కెమెరాలో బంధించింది. అందులో కరీనా టైప్ చేసిన మెసేజ్ కూడా క్లియర్‌గా కనబడడంతో ఈ విషయం వెలుగులోకొచ్చింది. కరీనా పంపిన మెసేజ్‌కు స్పందిస్తూ సైఫ్ పంపిన మెసేజ్‌ను కరీనా చదువుతుండగా దానిని కూడా ఆ కెమెరా బంధించడం విశేషం. వెనుక నుంచి ఓ కెమెరా తనపై జూమ్ చేసిన విషయాన్ని కరీనా గమనించలేకపోవడంతో ఇదంతా వెలుగులోకొచ్చేసింది. సైఫ్ చేసిన వ్యాఖ్య పట్ల కళ్లనీళ్లపర్యంతం అయిన కరీనా అనంతరం తీవ్ర స్థాయిలో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేసిందని సమాచారం!

ఇంటర్‌నెట్‌లో సినిమా విశేషాల కోసం
www.suryaa.com